




Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 | చిత్తూరు | సంపుటి: 01 - సంచిక : 117 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు జ్ఞాపిక అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు





# హంస వాహనంపై మలయప్పస్వామి !



**తిరుమల - సూర్య వాస్తవం:** శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజైన గురువారం రాత్రి శ్రీమలయప్పస్వామి వారు సరస్వతి అలంకారంలో వీణ ధరించి హంస వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. హంస వాహన సేవలో శ్రీ మలయప్పస్వామి వారు జ్ఞానమూర్తిగా ప్రకాశిస్తాడు. ఐతిహ్యానుసారం బ్రహ్మ వాహనమైన హంస జ్ఞానానికి ప్రతీక. పాలను, నీళ్లను వేరుచేసే విచక్షణ దీని స్వభావం. ఇది ఆత్మానాత్మ వివేకానికి సూచిక. అందుకే ఉపని షత్తులు పరమాత్మతో సంయోగం చెందిన మహనీయులను పరమహంసగా అభివర్ణిస్తున్నాయి. శ్రీవారు భక్తులలో అహంభావాన్ని తొలగించి జ్ఞానసిద్ధి, బ్రహ్మపద ప్రాప్తి కలిగించేందుకే హంస వాహ నాన్ని అధిరోహిస్తాడని పురాణాలు ఘోషిస్తున్నాయి. ఈ వాహన సేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### చిన్నశేష వాహనంపై శ్రీకృష్ణుడి అలంకారంలో మలయప్ప దర్శనం

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన గురువారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఐదు తలల చిన్నశేష వాహనంపై గురువాయూరు శ్రీకృష్ణుడి అలంకారంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఏనుగులు, అశ్వాలు ముందు కదులుతుండగా భక్తుల కోలాటాలు, మంగళ వాయిద్యాలు, ఇతర కళాప్రదర్శనల నడుమ వాహనసేవ అత్యంత రమణీయంగా జరిగింది.



### చిన్నశేష వాహనం-కుటుంబ శ్రేయస్సు

చిన్నశేషుడిని వాసుకి(నాగలోకానికి రాజు)గా భావిస్తారు. శ్రీ వైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని సందర్శిస్తే భక్తులకు కుటుంబ శ్రేయస్సుతోపాటు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హంస వాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# అనంతలో ఆడ శిశువు ఆక్రందనలు

- నవజాత శిశువును కవర్‌లో చుట్టి రోడ్డు పక్కన వదిలేసిన దుర్మార్గం
- తెలతెలవారుతుండగా వినిపించిన శిశువు కేకలు
- తక్షణం రంగంలోకి దిగిన ఐసీడీఎస్ పీడీ నాగమణి, మహిళా పోలీసులు, ఆరోగ్య కార్యకర్తలు

- అక్కున చేర్చుకున్న అధికారుల బృందం
- ప్రభుత్వాస్పత్రికి తరలింపు
- జీజీహెచ్ డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత ఆధ్వర్యంలో ప్రత్యేక చికిత్స



తెలతెల వారుతుండగా వినిపించిన ఆడ శిశువు కేకలతో అనంతపురం ఉలిక్కిపడింది. అప్పుడే పుట్టిన నవజాత శిశువును ఎవరో ఓ కవర్ లో చుట్టి రోడ్డు పక్కన వదిలివెళ్లారు. అంతలోనే శిశువు కేకలతో చుట్టుపక్కల ఇళ్ల వారు అప్రమత్తమయ్యారు. అక్కడి దృశ్యాలు చూసి చలించిపోయారు. అయ్యో పాపం అంటూ ఆవేదన వ్యక్తం చేసారు. అధికారులు క్షణాల్లో అక్కడికి చేరుకొని శిశువును అక్కున చేర్చుకున్నారు.

- మిగతా 2లో..

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



## పరిసరాల పరిశుభ్రతతో స్వచ్ఛ తిరుపతి సాధ్యం

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25:** పరిసరాల పరిశుభ్రతతో స్వచ్ఛ తిరుపతి సాధ్యమని ఆ దిశగా ప్రజలందరూ అడుగులు వేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఉదయం మహిళా విశ్వవిద్యాలయం, ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ లో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించాలని తెలిపారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో, పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని తెలిపారు. దేశ ప్రధాని మోడీ జన్మదినం నుంచి మహాత్మా గాంధీ జయంతి వరకు దేశ వ్యాప్తంగా "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో భాగస్వామ్యం అయ్యి పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నామని అందరూ ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఉమా, డిప్యూటీ కమిషనర్ అమరయ్య లు మాట్లాడుతూ మన ఇళ్లే కాకుండా మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థుల్లో ఈ మార్పు తెస్తే త్వరగా ప్రజల్లో అవగాహన వస్తుందని తెలిపారు. 14 రోజులు పాటు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి రోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలందరూ భాగస్వాములు అయ్యి స్వచ్ఛ తిరుపతి సాధనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, రజక కార్పొరేషన్ మెంబర్ కరాటే చంద్ర, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రర్ రజనీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, విశ్వవిద్యాలయం విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో భక్తులకు నూతన వసతి సముదాయం

### - ఉపరాష్ట్రపతితో కలిసి ప్రారంభించిన సీఎం



**తిరుమల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25:** శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు నూతన వసతి సముదాయం అందుబాటులోకి వచ్చింది. ఉపరాష్ట్రపతి గౌరవ శ్రీ సీపీ రాధాకృష్ణన్ తో కలిసి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నూతన వసతి సముదాయాన్ని (వేంకటాద్రి నిలయాన్ని) ప్రారంభించారు. పీఏసీ 5ను రూ.102 కోట్ల వ్యయంతో టీటీడీ నిర్మించింది. ఎలాంటి ముందస్తు బుకింగ్ లేకుండా వచ్చిన భక్తులకు వసతి కల్పించేందుకు గానూ నూతన వసతి సముదాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ భవనం ద్వారా ఒకేసారి 4 వేల మంది భక్తులకు ఉచిత వసతి సౌకర్యం కల్పించేలా నిర్మించారు. ఈ నూతన వసతి సముదాయంలో 16 డార్మిటరీలు, 2400 లాకర్లు, 24 గంటలూ వేడినీటి సదుపాయం తదితర సౌకర్యాలతో ఈ పిలిగ్రిమ్స్ అమెనిటీస్ సెంటర్ 5 ను తీర్చిదిద్దారు. అలాగే ఒకేసారి 80 మంది భక్తులు తలనీలాలు సమర్పించేందుకు వీలుగా కల్యాణ కట్టను కూడా ఈ పీఏసీ 5 ప్రాంగణంలో టీటీడీ ఏర్పాటు చేసింది. ఒకేసారి 1400 మంది భక్తులు భోజనం చేసేందుకు వీలుగా ఈ కాంప్లెక్సులో రెండు భారీ డైనింగ్ హాళ్లను కూడా అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా వసతి గృహం బుకింగ్ కౌంటర్ లో బుకింగ్ జరుగుతున్న విధానాన్ని అధికారులు వివరించారు. తొలి వసతి బుకింగ్ టోకెన్ ఓ భక్తురాలికి సీఎం చంద్రబాబు అందించారు. తిరుమల పోటులో కొత్తగా తీసుకువచ్చిన ప్రసాదం తయారీ కోసం వినియోగించే సార్టింగ్ యంత్రాలను ప్రారంభించారు. అనంతరం ఈ ప్రాంగణంలోనే ఏర్పాటు చేసిన వేస్ట్ కలెక్షన్ (వ్యర్థాల సేకరణ) యంత్రాన్ని ఇరువురు నేతలు ఆసక్తిగా పరిశీలించారు.

#### టెక్నాలజీతో క్యూలైన్ల నిర్వహణకు ఐసీసీ సెంటర్

ఐసీసీ సెంటర్ ను పరిశీలించిన సిఎం చంద్రబాబు

తిరుమలలో పీఏసీ - 5ను ప్రారంభించిన అనంతరం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని ఐసిసి సెంటర్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.

# అనంతలో ఆడ శిశువు ఆక్రందనలు

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25:** అనంతపురం సాయినగర్ 7వ క్రాస్ లో గురువారం తెల్లవారుజామున నవజాత శిశువు(ఆడబిడ్డ)ను పాలిథిన్ కవర్ లో చుట్టి రోడ్డు పక్కగా వదిలి వెళ్ళడం అందరినీ ఆందోళనకు గురి చేసింది. శిశువు కేకలు విని చుట్టు పక్కల ఇళ్ల వారు నిద్రలేచి అందరికీ సమాచారం ఇచ్చారు.

#### తక్షణం రంగంలోకి అధికారులు

ఈ విషయం క్షణాల్లో అందరికీ తెలిసిపోయింది. వెంటనే 3వ సచివాలయం మహిళా పోలీస్ టీఎం సుస్మిత, అంగన్వాడీ కార్యకర్త అరుణ, ఏ.ఎన్.ఎం లక్ష్మీ ఎక్కడికి చేరుకున్నారు. ఐసీడీఎస్ పీడీ మల్లెపోగు నాగమణి, డీసీపీఓ మంజునాథ్, టూ టౌన్ ఎస్.ఐ రుష్యేంద్ర, ఎస్.ఐ చైల్డ్ లైన్ సురేష్ తదితరులు రంగంలోకి దిగారు. శిశువును పరిశీలించారు.

పెద్దాసుపత్రి తరలింపు

బొడ్డూడని.. కళ్లు కూడా తెరవని నవజాత శిశువును అధికారుల బృందం అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రికి తరలించారు.

#### డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత చొరవతో మెరుగైన వైద్యం

ఉదయం ఎనిమిది గంటలకల్లా సమాచారం తెలిసిన వెంటనే డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత ఆస్పత్రికి చేరుకున్నారు. తనే స్వయంగా శిశువును పరీక్షించారు. వైద్యులతోనూ మరోసారి అన్ని రకాలుగా పరీక్షించారు. శిశువుకు అంటిన రక్తపు మరకలను శుభ్రం చేయించారు. నవజాత శిశు కేంద్రానికి తరలించారు. ప్రస్తుతానికి శిశువు ఆరోగ్యంగానే ఉందని, అయినా 72 గంటలు తమ పరిశీలనలోనే ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ఆ తరువాత ఆస్పత్రిలోని అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ న్యూట్రిషన్ బోయ సాయిపల్లవి, కౌన్సిలర్ డా.రాధ, స్టాఫ్ నర్స్



బళ్లారి సుకన్య, ఇతర సిబ్బందితో మాట్లాడి..శిశువుకు కావలసిన పాలను అందించాలని సూచించారు. 72 గంటల తరువాత శిశువును ఐసీడీఎస్ ఆధ్వర్యంలోని శిశు గృహకు తరలించినా అవసరమైన పాలు ఇక్కడి నుంచే అందిస్తామని డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత ఐసీడీఎస్ పీడీ నాగమణికి సూచించారు.

#### ఎవరిదీ పాపం

అప్పుడే పుట్టి..కనీసం రక్తపు మరకలు కూడా ఆరని..బొడ్డుని.. కళ్ళు కూడా తెరవని శిశువును వదిలిపెట్టేకి వారికి మనస్సు ఎలా వచ్చిందోనని అందరూ శాపనార్థాలు పెట్టారు. అసలు కారకులు ఎవరో గుర్తించాలని, ఘటనకు దారి తీసిన పరిస్థితులు తెలుసుకోవాలని కూడా అధికారులను పలువురు కోరారు. కారణాలు ఏమైనా శిశువును చంపకుండా..కనీసం ప్రాణంతోనైనా వదిలి పెట్టినందుకు వారికి రెండు చేతులతో మొక్కాలని పలువురు పేర్కొన్నారు. సకాలంలో స్పందించిన మహిళా పోలీస్ సుస్మిత, అంగన్వాడీ వర్కర్ అరుణ, ఆరోగ్య కార్యకర్త లక్ష్మీ సహా అధికారులందరికీ స్థానికులు అభినందించారు.

# పరిసరాల పరిశుభ్రతపై బాధ్యత కలిగి ఉండాలి

### - కలెక్టర్ సుమిత్ కుమార్




**చిత్తూరు, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25:** పరిశుభ్రత పై ప్రజలు బాధ్యత కలిగి ఉండాలని శ్రమదానం ద్వారా పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు గురువారం చిత్తూరు పట్టణం లోని గంగినేని చెరువు వద్ద స్వచ్ఛతహి సేవ 2025 లో భాగంగా ఏక్ దిన్ ఎఏక్ గంటుఏక్ సాత్ స్వచ్ఛత కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ఆరోగ్యం. ఆనందం అని ప్రజలు తమ పరిసరాల శుభ్రత పై బాధ్యత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మూడవ శనివారం స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పదిరోజుల పాటు శ్రమధానము కార్యక్రమానికి పరిసరాల పరిశుభ్రత ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు జిల్లాలో సుమారు 2000 మందికి పైగా పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారని వారి విధులు ఉదయం నాలుగున్నర గంటల నుండి 10 గంటల వరకు పనిచేస్తున్నారని నగరంలో ప్రతిరోజు ఏర్పడే చెత్తలో సుమారు 50% బాధ్యత లేకుండా ప్రజలు పడవేసి నవే ఉన్నాయని కలెక్టర్ తెలిపారు పార్కులు. బస్టాండు. మార్కెట్ లు. పురవీధులలో ప్లాస్టిక్ కవర్లు బాటిల్లు బిస్కెట్ మరియు చాక్లెట్ కవర్లు బాధ్యత లేకుండా పడవేస్తున్నారని పారిశుధ్య కార్మికులు ప్రతిరోజు సమస్యను ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పని భారం పెరుగుతుందని నాగరికలుగా సమాజంలో పారిశుధ్య 0 పై ప్రజలు దృష్టి పెట్టి చెత్తబుట్టలను వాడటం ద్వారా పారిశుద్ధ కార్మికులకు సహాయంగా ఉంటుందని కలెక్టర్ వివరించారు విద్యార్థులు కూడా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండి వారి తల్లిదండ్రులను ప్రోత్సహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వ ఆలయాలు. మసీదులు. చర్చిల వద్ద మెరుగైన పారిశుధ్యం ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు దీనితో పాటు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో కళాశాల వద్ద పచ్చదనం ప రీ శుభ్రత నిర్వహించాలని ఆయన ఆదేశించారు చిత్తూరు పట్టణంలో సుమారు 1.75 లక్షల మంది ప్రజానీకం ఉన్నారని మీరు ప్రతి నెల స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం ద్వారా కాలనీలు వీధులలో మొక్కలు నాటాలని కోరారు మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెరుగుతుందని వాతావరం చల్లబడుతుందని ఆరోగ్యమైన వాతావరణ ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని కార్పొరేషన్ పరిధిలో కార్పొరేట్ సిబ్బంది పారిశుధ్య నిర్వహణ కార్యక్రమంలో నిమగ్నమై ఉండాలని ఆయన కోరారు నగరపాలక మేయర్ ఆముద మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని తెలిపారు నగరంలో పారిశుధ్య కార్మికులకు పని భారం పెరిగిపోయిందని ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయడం చెత్త చెత్త బుట్టలలో పడవేయకపోవడం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచకపోవడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని వి ష జ్వరాలు ప్రబలుతాయని ఆమె సూచించారు సచివాలయ సెక్రటరీలు ఎన్జీవోల తో సమన్వయంచేసుకుని ప్రజల భాగస్వామ్యంతో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు నగర మేయరు అముదా నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.



## గుత్తి నూతన సీఐగా రామారావు



గుత్తి సూర్య వాస్తవం సెప్టెంబర్ 25: గుత్తి పోలీస్ స్టేషన్ నూతన సిఐ గా గురువారం బాధ్యతలు స్వీకరించిన రామారావు.గతంలో ఇ క్కడ సి ఐ గా పని చేస్తున్న వెంక టేశ్వర్లు పుట్టపర్తి ఎస్ బిసిఐ గా బదిలీ అయ్యారు.పుట్టపర్తి వి ఆ ర్లో ఉన్న రామారావును పోలీసు ఉన్నతాధికారులు ఇక్కడికి బది లీ చేశారు.ఈ సందర్భంగా ఆయ నకు సీఐలు సురేశ్,గౌతమ్,నాగ ప్ప,పోలీస్ సిబ్బంది అభినందన లు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరి రక్షిస్తామని చెప్పారు.అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు.

## పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



గాండ్లపెంట, సూర్య వాస్తవం,సెప్టెంబర్ 25: పరిశుభ్రతతోనే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటారని ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారి మారుతి మహేశ్వర్ పేర్కొన్నారు. స్వచ్ఛత హీ, సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ సోమశేఖర్, ఇంచార్జ్ ఎంపీడీవో సునీతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వీపర్లు చేత పట్టుకొని ఎంపీడీవో కార్యాలయం నందు పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అలాగే ప్రభుత్వ వైద్యాధికారి మారుతి మహేశ్వర్ ఇక్కడి సిబ్బందికి రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గ్రహంతుల్లా, గ్రామ కార్యదర్శి శివమూర్తి, తెదేపా నాయకులు దొనికొండ ఆనంద్, సికిందర్, సచివాలయ సిబ్బంది, ఆరోగ్యసిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుత్తి సీఐ వెంకటేశ్వర్లుకు వీడ్కోలు




గుత్తి సూర్య వాస్తవం సెప్టెంబర్ 25: గుత్తి సీఐ వెంకటేశ్వర్లును పుట్ట పర్తి ఎస్ బి కి బదిలీ చేశారు. రెండేళ్లుగా గుత్తిలో పని చేసిన వెంకటేశ్వర్లు గురువారం బదిలీపై వెళ్లారు.ఈ సంద ర్భంగా పోలీసులు ఘనంగా వీడ్కోలు పలికారు. కొత్త సీఐ రామారావు,ఎస్ఐ సురే శ్,ఏఎస్ఐలు నాగమాణిక్యం, రా మానుజుల రెడ్డి, పోలీసులు శా లవా,పూలమాలలతో సత్కరిం చారు.వెంకటేశ్వర్లు సేవలను కొనియాడారు.

## వృద్ధుడి గొంతులో ఇరుక్కున్న ఎముక

మదనపల్లి సూర్య వాస్తవం : వృద్ధుని గొంతులో ఎముక ఇరుక్కోవడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఈ సంఘటన గురువారం తంబళ్లపల్లె మండలంలో జరిగింది. బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు.. మండలంలోని రెక్కలకొండ తాండాకు చెందిన రామానాయక్ (70) చికెన్ తింటుండగా ఓ ఎముక గొంతులో ఇరుక్కుంది. దీంతో తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు బాధితున్ని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఎముకను తీయడం వీలు కాకపోవడంతో తిరుపతికి రెఫర్ చేశారు.

## సతీష్‌రెడ్డికి ఎమ్మెల్యే నివాళులు



పామిడి- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25: పామిడి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ మండల కన్వీనర్ సతీష్ రెడ్డి దారుణ హత్యకు గురైన విషయం తెలుసుకున్న గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పామిడి మండలం జి. కొట్టాల గ్రామానికి వెళ్లి సతీష్ రెడ్డి భౌతిక గాయానికి నివాళులర్పిస్తూ కుటుంబ సభ్యులకు అధైర్య పడకండి మీ కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని తెలియజేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇంత దారుణమైనంగా హత్య జరిగిందని ముఖ్యంగా పోలీస్ అధికారులకు తెలియజేస్తున్నాం ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని ఈ హత్య పైన నిజానిజాలు తెలిసే వరకు సమన్వయం పాటిస్తామని అధికారులు కూడా వెంటనే నిందితులను అరెస్టు చేసి శిక్షించాలని తెలియజేస్తూ గుంతకల్ నియోజకవర్గం ప్రశాంతతకి మారుపేరని ఇలాంటి నియోజకవర్గంలో ఈమధ్యనే కొన్ని హత్యలు జరుగుతున్న విషయాన్ని జిల్లా పోలీసు అధికారులు పరిగణంలోకి తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని ఇలాంటి హత్యలు వెనుక ఎంతటి వారు ఉన్నా వదలకుండా శిక్షించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గుంతకల్ మాజీ ఎమ్మెల్యే,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు అందరు పాల్గొన్నారు.

## పాము కాటుతో మహిళా రైతుకు తీవ్ర అస్వస్థత




మదనపల్లి సూర్య వాస్తవం : పాము కాటుతో మహిళా రైతు తీవ్ర అస్వస్థతకు గురైంది. ఈ సంఘటన గురువారం కురబలకోట మండలం లో జరిగింది. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు.. తెట్టు గ్రామానికి చెందిన గోపాల్ భార్య, మహిళా రైతు ప్రభావతి పొలానికి వెళ్లి వ్యవసాయ పనులు చేస్తుండగా చెట్ల పొదల్లో దాగున్న పాము కాటు వేసింది. దీంతో తీవ్ర అస్వస్థత కు గురైన ప్రభావతిని కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు.

# క్యాన్సర్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

- డాక్టర్ సౌందర్య

కనేకల్ సెప్టెంబర్ 25, సూర్య వాస్తవం: కనేకల్ మండలంలోని గెనిగేరా గ్రామంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అమలు చేస్తున్న "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం డాక్టర్ సౌందర్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళల ఆరోగ్యం, పోషణ, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపించే క్యాన్సర్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా చిన్నపాటి అనుమానాలు ఉన్న వెంటనే స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.శిబిరంలో గ్రామ ప్రజలకు బీపీ, దయాబెటిస్ పరీక్షలు నిర్వహించి, వ్యాధిగ్రస్తులకు ఉచిత మందులు అందజేశారు. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న మహిళలు, కిశోర బాలికలకు హీమోగ్లోబిన్ పరీక్షలు చేసి, రక్తహీనత ఉన్న వారికి అవసరమైన మందులు అందజేశారు.గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించి, గర్భధారణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సరైన పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. అలాగే వారికి ఎం.సి.పీ కార్డులు అందజేశారు.ఇక పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. యుక్తవయసు బాలికలు, మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌందర్య , సర్పంచ్ భాస్కర్ రెడ్డి ,ఎం పి హెచ్ ఈ ఓ తిరుపల్ నాయక్, ఎం పి హెచ్ (ఎ) రఘునాథ్ రెడ్డి ,ఎంపీహెస్




నరసింహులు, ఏ ఎన్ ఎం లు శశికళ దేవి, ప్రియాంక, సూపర్వైజర్ రత్నకుమారి, ఎమ్ ఎల్ హెచ్ పి ముత్యాలమ్మ, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగల ముఠా అరెస్ట్

- రూ. 4.70 లక్షల విలువైన ఆస్తులు రికవరీ
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

అన్నమయ్య బ్యూర్గో, సూర్య వాస్తవం సెప్టెంబర్ 25: అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలానికి చెందిన ఇద్దరు యువకులు వరుస దొంగతనాలు చేస్తూ పోలీసులకు చిక్కారు. విలువైన ఆస్తులను పూర్తిగా రికవరీ చేయడం జరిగింది.

ముద్దాయిల వివరాలు: రెపన బాలాజీ (19 సంవత్సరాలు), తండ్రి: సుధాకర్, వృత్తి: విద్యార్థి, చిరునామా: కమ్మరపల్లి గ్రామం, పడమటికోన పంచాయితీ, చిన్నమండెం మండలం. మండెం సాయి కుమార్ (28 సంవత్సరాలు), తండ్రి: సిద్ధయ్య, వృత్తి: నిరుద్యోగి, చిరునామా: అయ్యగారిపల్లి గ్రామం, పడమటికోన పంచాయితీ, చిన్నమండెం మండలం. నేరాల వివరాలు: చిన్నమండెం : రాత్రి, రామనాథపురం, చిన్నమండెం మండలం దొంగతనం చేసిన ఆస్తి: బంగారు చైను (18.100 గ్రా) నగదు రూ.12,000/- రికవరీ: పూర్తి ఆస్తి స్వాధీనం. రాయచోటి తేదీ: 7/8-08-2025 రాత్రి, స్థలం: రాయచోటి టౌన్, ఎగువ అబ్బవరం దొంగతనం చేసిన ఆస్తి: రూ.2,18,000/- నగదు, మొబైల్ ఫోన్ రికవరీ: రూ.1,80,000/- నగదు ఫోన్ స్వాధీనం. కొంత డబ్బు ఆన్‌లైన్ బెట్టింగులకు ఖర్చు పెట్టినట్లు విచారణలో వెల్లడైంది. చిన్నచౌక్ (మోటార్ సైకిల్ దొంగతనం) తేదీ: 18-09-2025 రాత్రి 9:30 స్థలం: కడప బస్ స్టాండ్ సమీపం, దొంగతనం చేసిన ఆస్తి: 125 స్కూటీ విలువ రూ.60,000/- రికవరీ: పూర్తిగా స్వాధీనం పోలీస్ ఆపరేషన్: జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, రాయచోటి డిఎస్పీ యం.ఆర్ కృష్ణమోహన్, రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, పర్యవేక్షణలో, చిన్నమండెం ఎస్ఐ సుధాకర్ మరియు సిబ్బంది 2025 సెప్టెంబర్ 25వ తేదీ ఉదయం 10 గంటలకు




చిన్నమండెం మండలం, పడమటికోన పంచాయితీ, నడిగడ్డపల్లి క్రాస్ రోడ్ వద్ద ముద్దాయిలను అరెస్ట్ చేసి మొత్తం ఆస్తిని రికవరీ చేశారు. ముద్దాయిలను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. "ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. దొంగతనాల వంటి నేరాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువులో, జీవితంలో ముందుకు సాగాలి" అని ఎస్పీ సూచించారు.

# ఘనంగా దీనదయాల్ జయంతి

గాండ్లపెంట, సూర్య వాస్తవం,సెప్టెంబర్ 25: దీన్ దయాల్ 109వ ఉపాధ్యాయ జయంతిని బిజెపి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో దీన్ దయాల్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నియమించారు. ఈ సందర్భంగా దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం దీన్ దయాల్ ఆవశ్యకత గురించి ప్రజలకు తెలియజేశారు. ముఖ్యంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ వృత్తికి చేసిన కృషిని, సేవలను వారు కొనియాడారు. అనంతరం ద్వారనాల వద్ద రైతు మాధవరెడ్డి పొలంలోమొక్కలు నాటి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వేమయ్య, క్షేత్ర సహాయకుడు రమణప్ప, తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

చెన్నూరు సూర్య వాస్తవం సెప్టెంబర్ 25:- మండలంలో అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ సరస్వతి తెలిపారు. గురువారం ఆమె మండలంలోని రామనపల్లి గ్రామంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను కార్డుదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చౌక దుకాణాల ద్వారా బియ్యం పంపిణీలో అక్రమాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు కొత్త రేషన్ కార్డుల చౌక దుకాణాల సరుకుల వివరాలను తెలుసుకోవచ్చని ఆమె అన్నారు. డీలర్ల వద్దకు వచ్చిన సరుకులు, కార్డు దారులకు పంపిణీ చేసిన సరుకుల వివరాలను కూడా స్మార్ట్



కార్డుల ద్వారా తెలుసుకోవచ్చని ఆమె తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సిబ్బంది ద్వారా, డీలర్ల ద్వారా10573 రేషన్ స్మార్ట్ కార్డులు ప్రతి ఇంటికి వెళ్లి ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ



కమిటీ చైర్మన్ తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి( బుజ్జన్న) మండల సొసైటీ అధ్యక్షులు ముండ్ల శ్రీనివాసరెడ్డి,తెలుగుదేశం నాయకులు మల్లికార్జున్ రెడ్డి, ముండ్ల నరసింహారెడ్డి, భవాని ఆచారి, వేల్పుల సుబ్రహ్మణ్యం, రఘు,నాగ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఊర్లకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ ఎం కృష్ణారెడ్డి

చెన్నూరు సెప్టెంబర్ 25 :- దసరా పండుగను పురస్కరించుకుని ఇంటిని వదిలి ఊర్లకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండకపోతే దొంగల బెడద నుండి ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని అలా కాకుండా తమ ఇంటికి సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. గురువారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, కడప డిఎస్పి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల ప్రజలకు దసరా పండుగకు ఊర్లకు వెళ్లే ప్రజలకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఊరికి వెళ్లే ప్రజలు తమ ఇంటి ప్రధాన తలుపులు, వెనుక తలుపులు, బాల్కనీలకు బలమైన తాళాలు వేయాలని తెలిపారు. అలాగే విలువైన వస్తువులు ఇంట్లో ఉంచ రాదని నగలు, నగదు, ముఖ్యమైన పత్రాలను బ్యాంక్ లాకర్‌లో భద్రపరచుకోవాలన్నారు. ఇంటి గేట్లకు బయట తాళాలు వేయ రాదని లోపల తాళం



వేసుకోవడం మంచిదని తెలియజేశారు. ఇంటి సమీపంలో సీ.సీ. కెమెరాలు అమ్మచుకోవడం మీ ఇంటి ముందు ద్వారం, వెనుక ద్వారం, రెండు ప్రక్కల భాగాల్లో హై రిజల్యూషన్ కెమెరాలు అమర్చుండం మంచిదని తెలిపారు.వీటిని మీ మొబైల్ ఫోన్‌కి కనెక్ట్ చేసి, మీరు ఎక్కడ ఉన్నా పర్యవేక్షించేలా చూడాలన్నారు. అదేవిధంగా అదనంగా అలార్మ్ సిస్టమ్స్, సెన్సార్ లైట్లు ఏర్పాటు చేయడం మంచిదని తెలిపారు.ఇంటి యజమానులు ఎల్ హెచ్ ఎం ఎస్ సేవను వినియోగించుకోవాలని ఇల్లు ఖాళీ చేసి దూరంగా ప్రయాణించే ముందు దొంగల బారి నుండి రక్షించేందుకు ఎల్ హెచ్ ఎంఎస్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇందుకోసం వివిధ సమయాల్లో పోలీసులు మీ ఇంటిని పర్యవేక్షణ చేస్తారని ఇది ఉచిత పౌర సేవ అని తెలియజేశారు. అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని మీ వీధిలో లేదా ఇంటి దగ్గర పరిచయం లేని వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నారనిపిస్తే వెంటనే ఫోటో తీసి పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.

# అమ్మ దొంగా.. ఎన్ని బైక్ లు చోరీ చేసావురా..!

మదనపల్లి సూర్య వాస్తవం: ఈ దొంగ మామూలోడు కాదు. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా 40కి పైగా బైక్ లు చోరీ చేసి మదనపల్లె పోలీసులకు చిక్కాడు. ఆ వివరాలు.. చిత్తూరు జిల్లా, పుంగనూరు మండలం, చంద్రమాకులపల్లికి చెందిన వెంకట్ రెడ్డి మదనపల్లెతో పాటు వివిధ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను చోరీ చేశాడు. చోరీ చేసిన బైకులను పొరుగు రాష్ట్రాలకు తీసుకెళ్లి అమ్మేశాడు. అక్కడ చోరీ చేసిన బైక్ లను తీసుకొచ్చి ఇక్కడ అమ్ముతూ.. గత రెండేళ్లుగా పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నాడు. మదనపల్లె డిఎస్పి మహేంద్ర ఆదేశాలతో బైక్ ల దొంగను పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. పట్టు బడ్డ దొంగ వద్ద సుమారు రూ.15 లక్షలకు పైగా విలువచేసే 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. త్వరలోనే నిందితుడిని అరెస్టు చూపనున్నారు.



## నూతన ఎంపీడీవో కమలా బాయికి ఘన సన్మానం

గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25: గోరంట్ల ఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టిన కమలాబాయినీ మండలం లోని పాలసముద్రం పంచాయితీ తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమం లో పాలసముద్రం సహకార బ్యాంకు అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, మనోహర్,జయచంద్ర రెడ్డి,మూర్తి,గంగాధర్, వడిగేపల్లి సర్పంచ్ మూర్తి,ఇర్షాద్, వెంకటరమణ,పరమేష్ నాయక్,సుధాకర్, మల్లి, ఆంజనేయులు(ఫీల్డ్ అసిస్టెంట్), కాటేపల్లి అంజి,వెంకటేష్, అక్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రియురాలు కోసం యువకుడి ఆత్మహత్య



మదనపల్లి సూర్య వాస్తవం: ప్రియురాలు నుంచి విడదీశారని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన గురువారం బి.కొత్తకోట మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. బి.కొత్తకోట కు చెందిన గంగాధర్(33) టాటా ఏస్ డ్రైవర్ గా పని చేసుకునేవాడు. ఇతనికి భార్య సులోచన, రెండేళ్ల కుమార్తె ఉంది. కాగా మదనపల్లె మండలం, గంగన్నగారిపల్లె కు చెందిన నాగలక్ష్మి తో సహజీవనం చేస్తున్నాడు. ఈ క్రమంలో భార్య, బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేసి, గంగాధర్ ను నాగలక్ష్మి ని వేరు చేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన గంగాధర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితున్ని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## మహిళ విషయమై ఇరువర్గాల ఘర్షణ





మదనపల్లి సూర్య వాస్తవం: ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ లో నలుగురు గాయపడ్డారు. ఈ సంఘటన గురువారం మదనపల్లె మండలంలో జరిగింది. పోలీసు కథనం మేరకు.. మాలేపాడు పంచాయతీ, దొనబైలుకు చెందిన శంకరప్పనాయుడు భార్య మల్లీశ్వరి అదే గ్రామానికి చెందిన డి. వెంకట్రమణ కుమారుడు రామకృష్ణ తో పొలంలో చనువుగా ఉండినది. ఈ సమయంలో పొలానికి వెళ్లిన శంకరప్పనాయుడు, తమ్ముడు వై. వెంకట్రమణ లు గమనించి రామకృష్ణ పై దాడికి యత్నించారు. సమాచారం తెలుసుకున్న రామకృష్ణ తండ్రి డి. వెంకట్రమణ కత్తితో పొలానికి వెళ్ళి తన కుమారుడిపై దాడికి యత్నించిన శంకరప్పనాయుడు, వెంకట్రమణ లపై దాడి చేస్తాడు. వారు ప్రతిఘటించి ప్రతిదాడి చేస్తారు. మల్లీశ్వరి అడ్డుకోవడంతో ఆమెపై దాడి జరుగుతుంది. ఈ సమయంలో రామకృష్ణ పరారు కావడంతో ఈ దాడిలో నలుగురు గాయపడ్డారు. బాధితులు మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడంతో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. తాలూకా పోలీసులు విచారణ చేస్తున్నారు.

## స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్



పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25: పత్తికొండ పట్టణం నందు గల 5 వ సచివాలయము నందు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థ నారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమమును నాలుగో సచివాలయంలో నిర్వహించడం జరిగినదని డాక్టర్ సుజాత గారు తెలిపారు ఇందులో దీని ముఖ్య ఉద్దేశము ఆరోగ్యవంతమైన మహిళ కుటుంబంలో ఉంటే కుటుంబం కూడా బలంగా ఉంటుందని దీని ఉద్దేశమని మహిళలందరూ ఇందులో పాల్గొని వారికి అవసరమైన పరీక్షలు మరియు ముఖ్యంగా క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని ఆమె సందర్భంగా తెలియజేశారు అదే విధంగా గర్భిణీ స్త్రీలు పిల్లలకు పరీక్షలు చేసి టీకాలు వేయడం జరిగిఉందని ఇందులో గర్భిణీ స్త్రీలకు పిల్లలకు అంగనవాడి సెంటర్స్ నుండి అందుతున్న పౌష్టికాహారాన్ని సకాలంలో వినియోగించుకోవాలని ఆమె సందర్భంగా వచ్చిన మహిళలకు తెలియజేశారు ఇందులో సూపర్వైజర్ లో సాయిబాబా ప్రకాష్ వరలక్ష్మి ఏఎన్ఎంలు ఎం ఎల్ ఎస్ పి ఆశలు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నట్లు ఆమె తెలియజేశారు

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు




అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25: జిల్లా వ్యాప్తంగా గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదు. త్రిబుల్ రైడింగ్, ఓవర్ లోడింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు.

## వేడి పాల పాత్రలోకి పడి చిన్నారి మృతి



అనంతపురం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25: బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు వద్ద అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏడాదిన్నర చిన్నారి ఆడుకుంటూ వేడి పాల పాత్రలోకి పడి మృతి.. సేవా సుప్రీం ఏజెన్సీ కింద పాఠశాలలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న కృష్ణవేణి అనే మహిళ కుమార్తె 17 నెలల అక్షిత ఆడుకుంటూ కిచెన్‌లోకి వెళ్లింది. విద్యార్థులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన వేడి పాలను చల్లార్చడం కోసం డెక్ష ఫ్యాన్ కింద పెట్టిన పాలల్లోకి ప్రమాదవశాత్తూ పడి శరీరం మొత్తం కాలిపోయింది. ఆమె అరుపులు విని తల్లి వెంటనే బయటకు తీసి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వంటశాల వద్ద నిర్లక్ష్యం గా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . మొత్తం ఘటన సీసీ కెమెరాల్లో రికార్డ్ అయింది. ఈ ఘటనపై పోలీసులు కసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆశ్రమం ఉన్నా.. ప్రయోజనం సున్నా

- రూ. కోట్ల విలువైన భూమి స్వాహా కోసమే వృద్ధాశ్రమం
- కార్యక్రమాలు చేయకపోయినా ఆన్లైన్లో ఫోటోలు • శిథిలావస్థలో ఉన్న ఆశ్రమం
- ఇదే ఆశ్రమంలో ఓ వృద్ధుడు మృతి చెందగా ఆశ్రమాన్ని ఖాళీ చేసినట్లు సమాచారం
- అక్కడ ఏం జరుగుతుందో అధికారులు కన్నెత్తి చూడని వైనం
- నేటికీ అక్కడ కార్యక్రమాలు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం




అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం సెప్టెంబర్ 25: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని రాజంపేట మండలం రాయచోటి రోడ్డు వాసవి త్రిపురాంబిక సేవ ఆశ్రమము పేరుతో అమ్మ నాన్నల వృద్ధాశ్రమం అని అదేవిధంగా అక్కడే యోగా శిక్షణ కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఇందులో ఎటువంటి ఆశ్రమానికి చెందిన కార్యక్రమాలు కానరావడం లేదు. ఆశ్రమంలో పలు కార్యక్రమాలు చేస్తున్నట్లు పలు ఊరు వృద్ధులు ఇక్కడ ఉన్నట్లు వారికి సేవలు అందిస్తున్నట్లు సోషల్ మీడియాలతో పాటు పలుచోట్ల ఆన్లైన్లో చూపించడం జరుగుతోంది. కానీ ఆశ్రమం శిథిలావస్థలో ఉండాలేక ఆశ్రమాన్ని ఎవరైనా నడిపిస్తున్నారా అన్న కోణంలో ఎలాంటి అనువాలు లేవు ఈ ఆశ్రమం కేవలం అక్కడ ఉన్న కోట్ల రూపాయలు విఈలువైన భూమిని ఆజేసేందుకేనా అన్న అనుమానాలు రేకర్తిస్తున్నాయి. అయితే ఆశ్రమాన్ని తిరుపతికి చెందిన ఓ వ్యక్తి పర్యవేక్షించి అక్కడ మరో ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి సేవ చేసేందుకు ముందుకు రాగా అక్కడ ఉన్న పరిస్థితులను గమనించి అక్కడ కొందరిని ఆశ్రమంలోకి విధులకు తీసుకొని అందరూ విధులలో ఉన్నట్లు ఫోటోలను కూడా స్వీకరించి కార్యక్రమాలు చేస్తున్నట్లు కూడా ఫేస్బుకి పంపి చివరకు కొందరు తెలుస్తున్న అనంతరం ఆ సంస్థ అతను తన అనువాదం లేకుండా బయట తగిలించిన బోర్డులను కూడా తీసుకెళ్లినట్లు ఆప్రాంతవాసులు కొందరు తెలిపారు. వివరాల్లో కెళితే. రాజంపేట మండలంలో సబ్ డివిజన్ కాకుండా కోట్ల రూపాయల విలువ రేసీ ప్రభుత్వం భూమిని ఒక వ్యక్తి సొంతం చేసుకున్నాడనే విమర్శలు ఉన్నాయి. అక్కడ వృద్ధాశ్రమం నిర్మించి అమ్మ నాన్న వృద్ధాశ్రమం పేరుతో సేవ చేస్తున్నట్లు ప్రచారం బాగా చేసుకున్నారు. వాస్తవానికి అక్కడ ఎవరూ లేకపోయినా కేవలం పాత ఫోటోలు, వీడియోలు చూపిస్తూ నిధులు దండుకుంటునట్లు తెలుస్తోంది. ప్రభుత్వం వృద్ధుల సంక్షేము కోసం భూమిని ఉచితంగా లేదా తక్కువ ధరలకు కేటాయిస్తాయి. ఇదే అదనుగా మోసగాళ్లు కొందరు వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తామని దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ భూమిని తమ పేరు మీద రాయించుకుంటారూ భూమి చక్కించుకున్న అనంతరం అక్కడ పెదవారిని వృద్ధులను కానీ. వృద్ధాశ్రమం ఏర్పాటు చేయకుండా.. భూమిని ఖాళీగా ఉంచేసి లేదా ఇతర వ్యాపారాలకు వినియోగించుకుంటారు. కార్యక్రమాలు ఏమీ చేయకుండా మరికొన్ని చోట్ల జరిగే కార్యక్రమాలలో వీరు పాల్గొని ఆ ఫోటోలను కూడా శైలిలోనే అన్నట్టుగా ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియా తదితర చోట్ల వీరు ప్రధాన ఆయుధంగా వాడుకుంటారు. సరిగ్గా రాజంపేట ప్రాంతంలో జరిగే పరిస్థితి కూడా అలాగే ఉందని పలువురు విమర్శిస్తున్నారు. గతంలో ఎప్పుడో తీసిన పిల్లలు, వృద్ధుల ఫోటోలను, పాత వీడియోలను కొత్తవిగా చూపిస్తూ అప్ లోడ్ చేసినట్లు సమాచారం. అయ్యా దిక్కు దిశాలేని వృద్ధులకు నిత్యావసరాలు కావాలి సాయం చేయండి.. అంటూ ఎమోషనల్గా పోస్టులు పెడుతూ ఉంటారు. దాన గుణం కలిగిన దాతలు కొందరు స్పందిస్తున్నారు. ప్రజల నుంచి పెద్దఎత్తున విరాళాలు వంట నక్కపునుణమైన ఆథ శరణాలయానికి తీసిన ఫోటోలు లేదా ఇంటర్నెట్ దొరికిన ఫో ఫోటోలను వాడుకుంటున్నాడనే వాదనలు బలంగానే వినవొస్తున్నాయి . ఏ టీవి ప్రతి వారం, ప్రతి నెల కొత్తగా అప్డేట్ చేస్తూ, అక్కడ నిజంగానే ఏదో జరుగుతున్నట్లు నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు ఈ మధ్యకాలంలోనే ఆగస్టు 25న అక్కడ కొందరు సిబ్బందిని తీసుకున్నట్లు అక్కడ కార్యక్రమాలు విరిగినట్లు సోషల్ మీడియాలో ఫోటోలు దుమ్ము రేకెత్తిస్తున్నాయి. ఈ సేవలోనే వృద్ధాశ్రమానికి సాయం చేయాలన్న ఉద్దేశంతో వెళ్లిన సమాజ సేవలో ఉన్న ఒక వ్యక్తి అక్కడి పరిస్థితి చూసి అక్కడ వృద్ధులు కాదు కదా.. కనీసం అనాథ శరణాలయంకు సంబంధించి ఏ ఒక్కరు కానీ కనిపించలేదని చెయితున్నారు. భవనం మొత్తం దుమ్ము దూళతో ఎప్పుడో చనిపోయిన అంతు కళేబరంతో దర్శనమిచ్చినట్లు వివరిస్తున్నారు. తీరా వివారిస్తే నెలలు కాదు సంవత్సరాలుగా ఇక్కడ వెదరూ లేరని తెలియ వచ్చింది. కానీ ఇంస్టాగ్రామ్ ఆన్లైన్ ఫేస్ బుక్ లలో కూడా గత నెల ఆగస్టు 2వ తేదీ వృద్ధులు అక్కడ ఉన్నట్లు పలు రకాలుగా వీడియోలు, ఫోటోలును పెట్టడం జరిగింది. ఈ ఆనాథ శరణాలయం ముప్పై కోట్ల విలువ చేసే భూమిని సొంతం చేసుకోవడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అమ్మానాన్నల వృద్ధాశ్రమంపై అధికారుల స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.





# ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి

చెన్నూరు సెప్టెంబర్ 25:- రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో తల్లికి వందనం పథకం ఆశా కార్యకర్తలందరికీ వర్తింపజేసి ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే వారికి వితంతు పెన్షన్ తో పాటు పెండింగ్ లో ఉన్న కరోనా, లెప్రసీ, టి.బి అలవెన్స్ ఇవ్వాలని ఏపీ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, కమలాపురం ఏరియా ఏఐటియుసి కార్యదర్శి పి చంద్రశేఖర్ లు రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. గురువారం వారు చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నికల ముందు తల్లికి వందనం పథకంలో ప్రతి ఇంటిలో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా అందరికీ 15 వేల రూపాయలు ఇస్తామని కూటమి పార్టీ నేతలు హామీ ఇచ్చారని కానీ ఆశా వర్కర్ల పిల్లలకు ఇవ్వకపోవడం సరైనది కాదన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కూటమి ప్రభుత్వ నేతలు చర్చించి ఆశా వర్కర్లకు తల్లికి వందనం పథకంలో అర్హులుగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది ఆశా కార్యకర్తలు వారి భర్తలు చనిపోయి కుటుంబ పోషణ భారమై వచ్చే పదివేల వేతనంతో జీవనం గడవడం కష్టసాధ్యమై ఆర్థిక ఇబ్బందులకు గురై మానసిక వేదనతో ఇబ్బందులు పడుతున్నారని అలాంటిది ఆశా కార్యకర్తలకు వితంతు పెన్షన్ ఇవ్వక పోవడంలో అంతర్యం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలోను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించి ప్రజలకి తీసుకెళ్ళేది ఆశా వర్కర్ లేనని వారు తెలిపారు. అలా ఆశా కార్యకర్తలు తమ విశిష్ట సేవలు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు అందిస్తున్నారని అలాంటి వారికి ప్రభుత్వ పథకాలు అందించక పోవడం బాధాకరమన్నారు. కరోనా, వరదలు, తుఫాను వంటి ప్రకృతి విపత్తుల సమయాలలో ఆశాలు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో 12 వేలు, గ్రామీణ ప్రాంతాలలో 10వేల రూపాయలు గౌరవ వేతనం తీసుకునే వారికి సంక్షేమ పథకాలు వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకుంటామని శాసనమండలిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించటం జరిగినదని అన్నారు. రాష్ట్రంలో విశిష్ట సేవలు అందిస్తు పదివేల వేతనం తీసుకుంటున్న ఆశా కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలని వారు ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. తల్లికి వందనము వితంతు పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్ ఆశా కార్యకర్తలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశాలకు మెరుగైన వేతనాలు ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న కరోనా, లెప్రసీ, టి బి అలవెన్సులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అనసూయ మండల నాయకులు ఉమామహేశ్వరి, సుమలత, అనసూయ ,షబానా, తులసి తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛతను ప్రజలందరూ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం సెప్టెంబర్ 25: స్వచ్ఛతను ప్రజలందరూ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా ప్రజలందరికీ పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం రాయచోటి పట్టణంలోని వీరభద్ర స్వామి ఆలయం వద్ద నుండి మార్కెట్ యార్డ్ వరకు రోడ్లను, కాలువలను శుభ్రపరిచే కార్యక్రమంలో... పారిశుద్ధ కార్మికులతో పాటు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఏక్ దిన్ - ఏక్ ఘంట - ఏక్ సాథ్ అని నినాదంతో దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని అందులో భాగంగా గురువారం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పరిశుభ్రత డ్రైవ్ కార్యక్రమంలో ప్రజలందరూ శ్రమదానం చేసి భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు వివిధ రకాలైన పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ




కార్యక్రమాలలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీఓలు, మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్ వర్కర్స్, ప్రభుత్వ ఉద్యోగులు, సాధారణ ప్రజలంతా కలసి ఒక గంట శ్రమదానం చేసి శుభ్రత కోసం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ప్రతి నెల మూడో శనివారం గౌరవ ముఖ్యమంత్రివర్యులు కూడా వేర్వేరు జిల్లాల్లో పాల్గొని ప్రజలకు ప్రేరణనిస్తున్నారు. కోట్లాది ప్రజలు దేశవ్యాప్తంగా పాల్గొని, తమ ప్రాంతాలను, పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ ఒక అందమైన వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. స్వచ్ఛత ఒక్కరోజు లేదా ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే కాకుండా ప్రతిరోజు జీవనశైలిలో భాగంగా కొనసాగాలని తెలిపారు. ఘన వ్యర్థ పదార్థాలను ప్రతి కుటుంబం జాగ్రత్తగా తొలగించాలని, డోర్ టు డోర్ చెత్త సేకరణ విషయంలో మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులను చెత్త సేకరించుటకు రోజు వస్తున్నారా, లేక వారానికి ఒకసారి వస్తున్నారా, ఎన్ని రోజులకు ఒకసారి వస్తున్నారని తదితర సమస్యల గురించి ఆరా తీశారు. వ్యాపారస్తులు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని అదేవిధంగా వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేయాలనుకున్నప్పుడు ఇంటి దగ్గర నుంచే బ్యాగులు తీసుకెళ్లాలన్నారు. దీంతో ప్లాస్టిక్ బ్యాగులు తిరిగి మన ఇంటికి రావని, మన పరిసరాలు అపరిశుభ్రం కావన్నారు. ప్లాస్టిక్ ను కాల్చి వేయడం వల్ల వాటి నుంచి వచ్చే రసాయనాలతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని మనకు ఎటువంటి చెడు వ్యసనాలు లేనప్పటికీ మనం చేస్తున్నటువంటి పనులు అపరిశుభ్రత వాతావరణం వల్ల జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలను ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మున్సిపల్ కమిషనర్ రవి, ఎల్ డి ఎం ఆంజనేయులు, మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్ వర్కర్స్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక

# ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25: ఈ నవంబరు 7,8,9 -2025 తేదీలలో అనంతపురంలోని ఆర్ డి టీ క్రీడా మైదానంలో నిర్వహించనున్న 7వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు - 2025 కి సంబంధించి గురువారం (25-09-2025) న, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్, మరియు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఏ.పి.రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, మరియు జనరల్ సెక్రటరీ రామిశెట్టి వెంకట రాజేష్ ఆధ్వర్యంలో "7వ రాష్ట్ర స్థాయి రెవిన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు %-% 2025" కు సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం కలెక్టర్ కార్యాలయం నందు ఏ.పి.ఆర్.ఎస్.ఏ రాష్ట్ర నాయకత్వం, శ్రీ సత్యసాయి జిల్లా %ఽ% అనంతపురము జిల్లా నాయకత్వం మరియు శ్రీ సత్యసాయి జిల్లా, రెవెన్యూ డివిజన్ అధికారుల సమక్షంలో నిర్వహించారు.

**లాటరీ విధానంలో డ్రెస్ కోడ్ ఎంపిక..:** అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొనే 26 జిల్లాలు మరియు సి.సి.ఎల్.ఏ కార్యాలయం మొత్తంగా 27 యూనిట్ల నుండి పాల్గొనే కంటింజెంట్ల కు సంబంధించిన డ్రెస్ కోడ్ రంగులను లాటరీ పద్ధతిలో నిర్ణయించి ప్రకటించారు, ఈ ఉత్సవాలు ఉద్యోగుల్లో స్నేహభావం, ఐక్యత, క్రీడాస్ఫూర్తి మరియు సాంస్కృతిక విలువలను పెంపొందించడానికి తోడ్పడ తాయని శ్రీయుత జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అభిప్రాయం వ్యక్తం చేసారు. బొప్పరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని సెలెక్టెడ్ క్రీడాకారులందరు రాబోయే క్రీడలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఏ.పి. రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామిశెట్టి వెంకట రాజేష్ ,ఏ.పి.ఆర్.ఎస్.ఏ. రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ జి.సోమశేఖర్, అనంతపురం జిల్లా రెవెన్యూ అధికారి శ్రీకాంత్ రెడ్డి, గ్రీన్ ఫీల్డ్ హైవే రామసుబ్బయ్య, పుట్టపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి శకుమారి, సువర్ణ, , కదిరి రెవిన్యూ డివిజన్ అధికారి. శర్మ, కో ఆర్డినేషన్ సూపరింటెండెంట్ షేక్సేన, గోరంట్ల తహసీల్దార్ జి మారుతీ, తహసీల్దార్, ఒడిసి శ్రీనివాస రెడ్డి, బుక్కపట్నం తహసీల్దార్ నరసింహులు, పెనుకొండ తహసీల్దార్ స్వాతి, డిప్యూటీ తహసీల్దార్ ప్రభావతి, అనంతపురం మరియు సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఆర్. ఎన్ .దివాకర్ , శ్రీ కే. మధు నాయక్ మరియు జిల్లాలోని ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ జయంతి



పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25: భారతీయ జనసంఘ్ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 109 వ జయంతి సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమలేష్ అధ్యక్షతన బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, ఎమ్మెస్ పార్థసారథి విచ్చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన బీజేపీ నాయకులు కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ ?శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఏకాత్మతా మానవతావాదం అనే మహోన్నత సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ?అట్టడుగు వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ఆధ్యాత్మికతనే ఆలంబనగామనిషి మనీషిగా ఎదగడమే లక్ష్యంగా ?దేశ సేవనే జీవిత పరమావధిగా కార్యకర్తల మనోహృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి పండిట్ దీన్ దయాల్ చూపిన మార్గంలోనే అంత్యోదయ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతోందని తెలియజేశారు. ఏకాత్మ మానవతావాదాన్ని ప్రవచించి, అంత్యోదయ విధానాన్ని రూపొందించి, ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి పటిష్ట పునాదులు వేసిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ?ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తలు స్మరించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తలుపుల గంగాధర్, జిల్లా సేవ పక్షోత్సవాల కన్వీనర్ రామోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు హరికృష్ణ గౌడ్ సాకే ఓబులేష్, జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సునీల్ వైట్ల, జిల్లా కోశాధికారి సురేంద్రబాబు జిల్లా కార్యదర్శి కుసుమ జయరాం జిల్లా కార్యవర్గ సభ్యులు సోకే రామాంజనేయులు, గాయత్రి యాదవ్, బీజేపీ నాయకులు బాలగంగాధర్, పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, నారాయణ, రామాంజినాయక్, మధుసూదన్ రాజేష్ , రూరల్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ భాస్కర్, సోషల్ మీడియా కో కన్వనర్ మేదర్ శ్రీనివాసులు, వివిధ మండలాల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లబ్ధిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25: జిల్లాలో దీపం-2 పథకం క్రింద రాయితీ జమ కాని లబ్ధిదారుల యొక్క సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సి ఎస్ డి టి లను, గ్యాస్ ఏజెన్సీలను ఆదేశించారు,గురువారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో దీపం-2 పథకంపై రాయితీ జమకాని ఫెయిల్యూర్ కేసులపై పౌరసరఫరాల శాఖ డీటీలు, గ్యాస్ ఏజెన్సీ లతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా దీపం-2 పథకం క్రింద బ్యాంకులలో రాయితీ జమ కాని లబ్ధిదారుల వివరాలను అందజేయాలని ఎల్ డి ఎం కు సూచించారు,గ్యాస్ ఏజెన్సీలు లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు లేకుండా రాయితీ జమ అయ్యేలా బ్యాంకులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రతివారం సి ఎస్ డి టి లు ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలని అన్నారు. అనంతరం సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు, ఈ సమావేశంలో డీఎస్ఓ వంశీకృష్ణ రెడ్డి, ఎల్ డి ఎం రమణ కుమార్, సి ఎస్ డి టి లు, గ్యాస్ ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ తోనే భవిష్యత్తు

### బెల్లాల చెరువులో కోటి మొక్కల పెంపకం కార్యక్రమం



గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25: పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్తు ఉంటుందని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం విధిగా బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటితో సంరక్షించేందుకు దత్తత తీసుకోవాల్సిన అవసరం ఉందని ఇన్చార్జి పీడి శ్రీలక్ష్మి తెలిపారు ఈ సందర్భంగా గోరంట్ల మండలంలోని బెల్లాల చెరువు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు కోటి మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా సరిహద్దు మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏపిడి శివానంద నాయక్ కుమార్ ఎంపీడీవో కమల భాయ్ ఏపీఓ నాగిరెడ్డి శ్రీకాంత్ టెక్నికల్ అసిస్టెంట్ నరసింహులు ఆధ్వర్యంలో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొక్కలు నాటి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్, హస్త కళలు డైరెక్టర్ పులేరు సోమశేఖర్,మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉత్తమ రెడ్డి,సహకార సంఘం చైర్ పర్సన్ బెల్లాల చెరువు చంద్ర,మనోహర్,మనోహర్, మూర్తి, నిడిమామిడి, కురుబ మల్లికార్జున, చాకల రామచంద్ర,వేణు, జయరామ్, గంగంపల్లి సుబహాన్, ప్రతాప్ నాయుడు, రోహిత్, తో పాటు ఉపాధి హామీ పథకం సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## పత్రాలు, హెల్మెట్ తప్పనిసరి

### ఎస్సై నాగరాజు హెచ్చరిక

పెళ్లకూరు, సూర్య వాస్తవం సెప్టెంబర్ 25:వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఆర్‌సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి అన్ని అవసరమైన పత్రాలు వెంట ఉంచుకోవడంతో పాటు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని పెళ్లకూరు ఎస్సై నాగరాజు సూచించారు. గురువారం ఆయన సిబ్బందితో కలిసి 71వ జాతీయ రహదారి నెలబల్లి సమీపంలో వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, "హెల్మెట్ ప్రాణాలను రక్షించే కవచం. వాహనదారులు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా వినియోగించాలి" అని స్పష్టం చేశారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై అపరాధ రుసుములు విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## స్మార్ట్ కార్డులతో రేషన్ కార్డు దారులకు మరింత సులభతరం



గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ %ఽ% చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండల కేంద్రంలో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి మరియు కూటమి నాయకులు,ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డ్స్ రీప్లేస్మెంట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రేషన్ స్మార్ట్ కార్డ్స్ ప్రజలకు ఇవ్వడం వలన అనేక ప్రయోజనాలు, పారదర్శకత పెరుగుతాయన్నారు ,ఈ స్మార్ట్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడ నుండైన రేషన్ షాప్ లో రేషన్ సరుకులు పొందవచ్చు అని, అవినీతికి తావులేకుండా, డిజిటల్ ట్రాకింగ్ ఉంటుంది అని అలాగే క్యూ ఆర్ కోడ్ ద్వారా లబ్ధిదారుల వివరాలు సులువుగా లభిస్తాయని, అలాగే సచివాలయాల ద్వారా రేషన్ కార్డు లో మార్పులు, చేర్పులు, దిద్దుబాట్లు చేసుకోవచ్చు అని ప్రజలకు వివరించారు,ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి మరియు బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మి నారాయణ, మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, హస్తకళ డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఉత్తమ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, వార్డ్ మెంబెర్ దేవాంగం నాగరాజు, మల్లికార్జున, చింతా బాస్కర్ రెడ్డి, కాయల ఓబుళప్ప, స్టోర్ డీలర్లు త్యాగ రాజు, రమేష్, మాయకుంట్ల నవీన్, నరసింహులు, టైలర్ లక్ష్మి నరసింహ, వాల్మీకి సోమశేఖర్, గుంటిపల్లి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణా దేవిగా కన్యకా పరమేశ్వరి దర్శనం





కనేకల్, సెప్టెంబర్ 26 సూర్య వాస్తవం: కనేకల్ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నాలుగవ రోజు ప్రత్యేకంగా అమ్మవారు వారాహి దేవి మరియు అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ అంతటా రంగురంగుల పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి పండుగ వాతావరణం నెలకొల్పారు. ఉదయం వేళ ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా, ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవారిని శోభాయమానమైన రీతిలో అలంకరించారు. సాయంత్రం వేళ భక్తుల సమక్షంలో ఘనంగా మంగళహారతి సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదాలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు అమ్మవారి మీద భక్తి పాటలు పాడుతూ మంగళహారతులు ఇచ్చారు.స్థానిక భక్తులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. నవరాత్రుల ప్రతి రోజూ విభిన్న రూపాలలో దర్శనమిచ్చే అమ్మవారిని చూసి భక్తులు తమ మనోరథాలు నెరవేరాలని ప్రార్థించారు.

## మహిళా అభ్యున్నతికి శ్రీకారం చుట్టింది చంద్రన్నే

- ఏఎంసీ చైర్మన్ మునిరాజు



గుడిపల్లి సూర్య వాస్తవం సెప్టెంబర్ 25 : మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పునాది వేసిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని కుప్పం ఏఎంసీ చైర్మన్ మునిరాజు అన్నారు. గురువారం ఆయన గుడిపల్లి వెలుగు కార్యాలయంలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా పాటిస్తూ కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నది చంద్రబాబు నాయుడని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా మార్చడానికి ఆయనకు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారి సంక్షేమానికి పాటు పడుతున్నారని అన్నారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ ముఖ్యమంత్రి తీసుకుంటున్న వినూత్నమైన నిర్ణయాలను ప్రజలు స్వాగతించారని తెలిపారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన తాగు సాగు నీటి కోసం ఏర్పాటైన హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టును తన భగీరథ ప్రయత్నంతో కుప్పానికి తీసుకురావడంలో సఫలీకృతమయ్యారన్నారు. వెలుగు సమాఖ్య ద్వారా మహిళా మణులు ఆర్థికంగా ఎదగాలని అందుకు ముఖ్యమంత్రి ఆశీస్సులతో నిధులు సమకూర్చడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. గుడిపల్లి మండల టిడిపి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల హామీలలో భాగంగా ప్రకటించిన సూపర్ సెక్స్ పథకంలో భాగంగా అన్ని హామీలను సంవత్సర కాలంలోనే అమలు చేసిన ఘనత చంద్రబాబు గారికి దక్కుతుందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కుప్పం నియోజకవర్గ ప్రజలు సహకరించాలని కోరారు. రానున్న నాలుగు సంవత్సరాలలో కుప్పం నియోజకవర్గ స్థితిగతులను మార్చే ప్రణాళిక ముఖ్యమంత్రి దగ్గర ఉందన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో మహిళలను ఎదిగేలా ముఖ్యమంత్రి ప్రోత్సహించడం హర్షణీయమన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం చేసేందుకు మహిళలందరికీ ఈ పథకాన్ని అమలు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ ఉదయ్ కుమార్, గుడిపల్లి మండల క్లస్టర్ ఇంచార్జ్ బాలాజీ, అధికారులు ఏపీఎం గ్రీటా, సీసీలు నారాయణ,షమీమ్, వెంకటస్వామి, వివో లీడర్లు, ఇతర నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## గుమ్మయ్య గారి పల్లిలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం



గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25: గోరంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని గుమ్మయగారి పల్లి గ్రామంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు, ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం గోరంట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి కార్మికులకు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఈవాడి దేవ సహాయం, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం, సంజయ్ కుమార్ నాయక్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి,వార్డు సభ్యులు నాగరాజు,రమేష్ కుమార్, అనుమోలు హరి, ప్రకాష్, ఋషబ దేవుడు,లక్ష్మీ నరసు ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి

- నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లాలి




నాయుడుపేట సూర్య వాసం సెప్టెంబర్ 25. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా కోరారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ అనే థీమ్ ని నాయుడుపేట మున్సిపాలిటీలోని గాంధీ మున్సిపల్ పార్క్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో ఉన్న పార్కును పట్టణ ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్, ఎన్విరాన్మెంట్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాత్యాయనీ అలంకరణలో భక్తులకు దర్శనం





పామిడి– సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25: పామిడి పట్టణంలోని ఉన్న కన్యకాపరమేశ్వరి దేవాలయం లో గురువారం రోజు ఉత్సవ విగ్రహం కాత్యాయనీ అలంకరణ తో భక్తులకు దర్శనం ఇచ్చారు. మూల విరాట్ 120చీరలు ఒడిబియ్యం మూటలతో మధ్యాహ్నం దర్శనం ఇచ్చారు. మణిదీప వర్ణన పారాయణం 11పర్యాయులు పాఠించారు. అనంతరం ఒక సంవత్సరం పాటు మనిద్వీప వర్ణన పారాయణం చేసిన 120మంది మహిళలకు అమ్మవారి ఒడిబియ్యం అందించారు. రాత్రి మహిళలచే నృత్య దీపిక ప్రదర్శించారు. అల్పాహార విందు అందించారు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జవహర్ నవోదయలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25: జవహర్ నవోదయ విద్యాలయాలలో 9,11 తరగతులకు ఖాళీగా ఉన్న సీట్ల కు సెలెక్షన్ టెస్ట్ ద్వారా ప్రవేశం కొరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ జరుగుచున్నవని లేపాక్షి నవోదయ విద్యాలయ సమితి ప్రిన్సిపల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల దాఖలు చివరి తేదీని 07 అక్టోబరు 2025 వరకు పొడిగించడమైన దన్నారు. అభ్యర్థులు ఈ క్రింద లింకును దర్శించడం ద్వారా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. 9 వ తరగతి ఆన్లైన్ లింక్ కొరకు : https://cbseitms.nic.in/2025/nvsix_9/, XI వ తరగతి ఆన్లైన్ లింక్ కొరకు: cbseitms.nic.in/2025/nvsix లింకుల ద్వారా...దరఖాస్తులు చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు దాఖలుకు చివరి తేదీ: 7.10.25, లిసెలక్షన్ టెస్ట్ తేదీ : 7.2.2026 సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దేవి నవరాత్రి వేడుకల్లో విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



పెళ్లకూరు, సూర్య వాస్తవం సెప్టెంబర్ 25: పెళ్లకూరు మండలంలోని చెంబడిపాలెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామంలో జరుగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సీరియల్ సెట్ లైటింగ్ అకస్మాత్తుగా ఆరిపోవడంతో దానిని సరిచేస్తుండగా పన్నీర్ సెల్వం (22) అనే యువకుడు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. ఈ ఘటన బుధవారం రాత్రి 11 గంటల సమయంలో జరిగింది. తీవ్ర గాయాలతో పడిపోవడంతో స్థానికులు అతనిని వెంటనే నాయుడుపేట సామాజిక వైద్యశాలకు తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి యువకుడు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘటనపై పెళ్లకూరు ఎస్సై కె. నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పన్నీర్ సెల్వం మృతి గ్రామంలో మరియు అతని కుటుంబంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఉత్సవాల సందడి ఒక్కసారిగా విషాద ఛాయల్లో మునిగిపోయింది.

## పోలేరమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

- కాత్యాయనీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ పోలేరమ్మ
- పోలేరమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన కమిటీ సభ్యులు



నాయుడుపేట సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25 : నాయుడుపేట గ్రామ దేవత పోలేరమ్మ ఆలయంలో విజయదశమిని పురస్కరించుకుని ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం పోలేరమ్మ అమ్మవారు కాత్యాయనీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అనంతరం పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని,తమ కోర్కెలు తీర్చమని వేడుకొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## శ్రీవారి హంస వాహన సేవలో

# ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు







తిరుమల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25 : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన గురువారం రాత్రి హంస వాహన సేవలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర, అస్సాం, కేరళ, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, ఝూర?ండ్, గుజరాత్ రాష్ట్రాల నుండి వచ్చిన మొత్తం 21 కళాబృందాలు 536 మంది కళాకారులు తమ ప్రత్యేక నృత్యాలు, వాయిద్యాలు, భజనలతో భక్తులను మంత్రముగ్ధుల్ని చేశారు.కేరళకు చెందిన కళాకారులు కథాకళి, ఆంధ్రప్రదేశ్ %ఁ% తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మహిళలు కూచిపూడి, భరతనాట్యం, కోలాటాలు, తప్పెటగుళ్ళు కనువిందు చేసింది. అదేవిధంగా గుజరాత్ – గర్బా నృత్యం, అస్సాం, – సత్రియ నృత్యం, రాజస్థాన్ – జఖరీ నృత్యం, ఝూర?ండ్ – నృత్యంతో అలరించారు.మహారాష్ట్ర – లావణి, పశ్చిమ బెంగాల్ – రాధాకృష్ణ రాసలీల, కర్ణాటక – హనుమాన్ చాలీసా నృత్య రూపకం, మహారాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కళాకారుల డ్రమ్స్ భక్తులను మైమరిపించాయి. అదేవిధంగా దీపం నృత్యాలు, భజనలు, జానపద నృత్యాలు, కోలాటాలు, భక్తి,ఆధ్యాత్మికతల సమ్మేళనంగా నిలిచాయి.

## స్త్రీ ఆరోగ్యమే కుటుంబ అభివృద్ధి పునాది: డాక్టర్ జితేంద్ర



పెళ్లకూరు, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 25: కుటుంబంలో స్త్రీ ఆరోగ్యవంతంగా ఉంటే ఆ కుటుంబం శక్తివంతంగా, ఆర్థికపరమైన అభివృద్ధికి దోహదపడుతుందని పెళ్లకూరు వైద్యాధికారి డాక్టర్ జితేంద్ర అన్నారు. గురువారం పెళ్లకూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని శిరసనంబేడు గ్రామంలో ప్రధాని మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని "స్వస్త్ నారీ %-% స్వశక్త్ పరివార్" అవగాహన కార్యక్రమాన్ని ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ జితేంద్ర మాట్లాడుతూ స్త్రీ ఆరోగ్యకరంగా ఉంటే కుటుంబం ఆరోగ్యవంతంగా, బలంగా నిలుస్తుందని తెలిపారు. సమపోషకాలు కలిగిన ఆహారం, ఆకుకూరల వినియోగం, నియమిత ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మహిళలకు మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ స్క్రీనింగ్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత నివారణకు వారానికి కనీసం నాలుగు సార్లు ఆకుకూరలను ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. గ్రామ హెల్త్ వెల్నెస్ సెంటర్లలో చిరువ్యాధులకు సమయానికి వైద్యం పొందవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి, టిడిపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి రెడ్డి, బిజెపి నాయకుడు నరేందర్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ ఎస్.కె. రియాజ్, హెచ్.వి. ద్రాక్షాయని, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (సి హెచ్ ఓ) తులసి, ఏఎన్ఎమ్స్ గీత, ఆశా కార్యకర్తలు మనెమ్మ, సుమతి, బుజ్జమ్మ, గురవమ్మ, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంతవరకు అహుడా అనుమతి లేని ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ మరియు అహుడా వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం,, సెప్టెంబర్ 25 : అనంతపురం నగరంలోని అహుడా కార్యాలయంలో గురువారం అహుడాపై సమీక్ష సమావేశం నిర్వహించగా, ఈ సమావేశంలో అహుడా చైర్మన్ టిసి.వరుణ్, జాయింట్ కలెక్టర్, అహుడా వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంతవరకు అహుడా అనుమతి లేని ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలన్నారు. అనుమతి లేని లేఅవుట్లు రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు అక్టోబర్ 23వ తేదీ చివరి తేదీ అని, ఆలోపు రెగ్యులరైజేషన్ చేసుకోవాలన్నారు. ఎంఐజి లేఔట్లలో పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ వారిని ఆదేశించారు. ప్రతి గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నగరంలోని అహుడాకార్యాలయంలో లేఅవుట్ అనుమతులు, బిల్డింగ్ అనుమతులు, ఎల్ఆర్ఎస్, ఎంఐజి సమస్యలపై అర్జీలు అందజేయవచ్చుని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. అహుడా సెక్రెటరీ జి.రామ కృష్ణారెడ్డి, ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ అవగాహన సదస్సులో 60 మందికి వైద్య సేవలు



పెళ్లకూరు, సూర్య వాస్తవం సెప్టెంబర్ 25:పెళ్లకూరు మండలంలోని చింతపూడి ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్ మరియు టాటా ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించాయి. నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానికులకు ఉచితంగా బీపీ, షుగర్, స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజలకు తిరుపతి అలిపిరి జూ పార్క్ సమీపంలోని లిస్వీకార్ క్యాన్సర్ హాస్పిటల్‌లిలో అతి తక్కువ ధరతో నిపుణుల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ సదస్సులో మొత్తం 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని డా. సుజాత మరియు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ హేమంత్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా 25 నుండి 65 సంవత్సరాల వయస్సు గల మహిళలు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డా. వెంకయ్య బాబు, రెడికుమారి, మెహతాజ్ స్టాఫ్ నర్స్, పెళ్లకూరు పిహెచ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )